పత్రికా ప్రకటన

అక్రమ లే ఔట్ల క్రమబద్ధీకరణకు అవకాశం

ఆగష్టు 31, 2019 లోగా రిజిస్టర్ అయిన వాటికి వర్తింపు

మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు

విఎంఆర్డిఏ, జనవరి 20 : విఎంఆర్డిఏ ద్వారా అక్రమ లే ఔట్ల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పిస్తున్నట్లు మెట్రోపాలిటన్ కమిషనర్ కోటేశ్వర రావు సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నం.10, తేదీ 08.1.2020 ఉత్తర్వులననుసరించి ఆగష్టు 31, 2019 లోగా రిజిస్టర్ అయిన లేఔట్లు, ప్లాట్లకు మాత్రమే ఈ క్రమబద్ధీకరణ వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వులు వెలువడిన 90 రోజుల లోపు దరఖాస్తుచేసుకోవాలని అన్నారు. దరఖాస్తు తో పాటు సైట్ ప్లాన్, టోపో ప్లాన్, డీటైల్డ్ లేఔట్ ప్లాన్, రిజిస్టర్డ్ సెల్ డీడ్ , లేటెస్ట్ ఈ.సి, లాండ్ కన్వర్షన్ సర్టిఫికేట్ తదితర డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలని తెలిపారు. అమలులో ఉన్న నిబంధనల మేరకు క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందన్నారు. విఎంఆర్డిఏ పరిధి లోనున్న విజియనగరం, నెల్లిమర్ల, యలమంచిలి ప్రాంతాల్లో క్రమబద్ధీకరణకు కూడా విఎంఆర్డిఏ కమిషనర్ ముందస్తు అనుమతి తో ఆయా అర్బన్ లోకల్ బాడీ కమిషనర్లు క్రమబద్ధీకరించుకోవచ్చునని తెలిపారు. కావున క్రమబద్ధీకరణకు అర్హత ఉన్న లేఔట్, ప్లాట్ యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జారీ: పిఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ